ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 12 ]
Total No. of Printed Pages : 12 ]
ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 59 ]
Total No. of Questions : 59 ]

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L**
**Code No. : 04-L**

**D**

**CCE PR**
**UNREVISED**
**REDUCED SYLLABUS**
**NSR & NSPR**

Question Paper Serial No. **813**

## ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

## Subject : First Language — TELUGU

**(ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / ಎನ್.ಎಸ್.ಆರ್. & ಎನ್.ಎಸ್.ಪಿ.ಆರ್.)**

**(Private Repeater / NSR & NSPR)**

ದಿನಾಂಕ : 12. 06. 2023 ] [ Date : 12. 06. 2023

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1-45 ರವರೆಗೆ ] [ Time : 10-30 A.M. to 1-45 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 125 ] [ Max. Marks : 125

### *విద్యార్థులకు సాధారణ సూచనలు :*

1. ఈ ప్రశ్నపత్రిక లక్ష్యాత్మక మరియు విషయాత్మక 59 ప్రశ్నలు కల్గియున్నది.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు/ మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

**TEAR HERE TO OPEN THE QUESTION PAPER**
**ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ**

**Tear here**

**I.** **కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి :** **10 × 1 = 10**

1. అత్యవసరము — ఇది ఈ సంధియగును

   (ఎ) వృద్ధి సంధి

   (బి) గుణ సంధి

   (సి) యణాదేశ సంధి

   (డి) త్రిక సంధి

2. నిండుకుండ — ఇది ఈ సమాసమగును

   (ఎ) తత్పురుష సమాసం

   (బి) కర్మధారయ సమాసం

   (సి) ద్విగు సమాసం

   (డి) ద్వంద్వ సమాసం

3. కొఱకున్, కై — ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు

   (ఎ) ప్రథమా విభక్తి

   (బి) ద్వితీయా విభక్తి

   (సి) తృతీయా విభక్తి

   (డి) చతుర్థీ విభక్తి

4. 'శార్ధూలం' — ఈ పద్యపాదానికి చెందిన గణములు

(ఎ) భ, ర, న, భ, భ, ర, వ

(బి) న, జ, భ, జ, జ, జ, ర

(సి) మ, స, జ, స, త, త, గ

(డి) స, భ, ర, న, మ, య, వ

5. జాతి, గుణ క్రియాదులను ఉన్నది ఉన్నట్లుగా చెబితే అది ఈ అలంకారమగును

(ఎ) స్వభావోక్తి అలంకారము

(బి) అతిశయోక్తి అలంకారము

(సి) ఉపమాలంకారము

(డి) ఉత్ప్రేక్షాలంకారము

6. ఋషి, ముని, తపస్వి, చిలుక — ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి

(ఎ) ఋషి

(బి) ముని

(సి) తపస్వి

(డి) చిలుక

7. రామాయణంలోని భాగాలను ఇలా అంటారు

(ఎ) పర్వములు

(బి) కాండలు

(సి) సర్గలు

(డి) స్కంధములు

8. పుడమి, అవని, ధరిత్రి — వీటికి పర్యాయపదముల నిచ్చు పదం

(ఎ) నీరు

(బి) నిప్పు

(సి) భూమి

(డి) ఆకాశం

9. తన జెండాపై పాము గుర్తు కలవాడు — వ్యుత్పత్త్యర్థము నిచ్చు పదం

(ఎ) సౌబలుడు

(బి) అంబికేయుడు

(సి) రాధేయుడు

(డి) నాగకేతనుడు

10. అడవి, నీరు, వెదురు — వీటికి నానార్థముల నిచ్చు పదం

(ఎ) వనం

(బి) జనం

(సి) ధనం

(డి) పవనం

**II. కింది వాటికి పద సంబంధాలను రాయండి :** **5 × 1 = 5**

11. ఆటంకం × నిరాటంకం :: ఆకారం × : ......................... .

12. సంతోషం : సంతసం :: ఆకాశం : ......................... .

13. పదడు = మన్ను :: పసిడి = : ......................... .

14. య, వ, ర లు : యణ్ణులు :: ఐ, ఔ లు : ......................... .

15. పేర్లను తెలుపునది : నామవాచకము :: పనిని తెలుపునది : ......................... .

**III. కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి :** **8 × 1 = 8**

16. సత్యాన్ని తప్పితే ఏమవుతుంది ?

17. పాండవులున్న వనం పేరేమిటి ?

18. మొట్టమొదటి భారతీయ విమాన చోదకుడెవరు ?

19. కంబారగారికి జ్ఞానపీఠ ప్రశస్తి దేనికి లభించింది ?

20. తిమ్మన ఏ రంగంలో నిపుణుడు ?

21. సామెత ఎలా ఏర్పడుతుంది ?

22. వికటించిన మానవనాగరికతకు నిలువెత్తు సాక్ష్యాలు ఎవరు ?

23. తండ్రి మాట కోసం అడవికి వెళ్ళిందెవరు ?

**IV. కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : 15 × 2 = 30**

24. రైతులో త్రిమూర్తుల రూపం ఎలా దాగివుంది ?

25. ఎలాంటి ప్రాంతాల్లో మేయకూడదని ఆవు దూడకు చెప్పింది ?

26. మర్త్యులకు నిజమైన భూషణం ఏది ?

27. ఫల్గునుడు ఎలాంటి బాధలు పడుతున్నాడని కర్ణుడు దుర్యోధనునితో అంటాడు?

28. మొదటి రోదసీయాత్రికుడెవరు ? అతడు ఏ దేశం తరుపున రోదసీయాత్ర చేశాడు ?

29. భారతీయ జ్ఞానపీఠ సంస్థను ఎవరు, ఎప్పుడు స్థాపించారు ?

30. ఆశువుగా పద్యం చెప్పడానికి ఏమేమి ఉండాలని పెద్దన చెప్పాడు ?

31. సామెత అనే మాట ఇతర భాషల్లో ఏయే పేర్లతో పిలువబడుతున్నది ?

32. 'అక్కడి నిర్వాహకులే కంట తడిపెట్టారట' ఎందుకు ?

33. పెదతండ్రి ఇంటిలో పాండవులు ఎలా మెలిగారు ?

34. రైతుకు అన్నదాత అనే పేరు ఎలా వచ్చింది ?

35. వజ్రనాభుడు ఎవరివల్ల వరాలు పొందాడు ? ఎవరిపై దండెత్తాడు ?

36. తల్లిమాటలు విని దూడ ఎలా బాధపడింది ?

37. పెద్దల మాట చద్ది మూట అని ఎందుకంటారు ?

38. కంబార ఏయే ఊళ్ళలో ఉపన్యాసక వృత్తిని చేశారు ?

**V. కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి :** **4 × 3 = 12**

39. పింగళి సూరన

40. శ్రీ దీపాలపిచ్చయ్యశాస్త్రి

41. గోన బుద్ధారెడ్డి

42. డా. అంతటి నరసింహం

**VI. కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము :** **1 × 3 = 3**

43. కారత నీకు దోచెదనొ కాని తనుద్యుతి బాసితిన్ జుమీ.

**VII. కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి :** **1 × 3 = 3**

44. కాంతా! నీ ముఖము చంద్రబింబము వలె అందముగా ఉన్నది.

**VIII. కింది సామెతలలో రెండింటిని వివరించండి :** **2 × 3 = 6**

45. సాధనమున పనులు సమకూరు ధరలోన.

*లేదా*

దాసుని తప్పు దండముతో సరి.

46. తప్పు లెన్నువారు తమ తప్పులెరుగరు.

*లేదా*

కడవంత గుమ్మడికాయ కత్తిపీటకు లోకువ.

**IX. కింది వానికి సందర్భములను వివరించండి :** **6 × 3 = 18**

47. గట్టిగా గొల్వ రాఘవుడుండ గంటి.

48. మమత్వంబు విడువుమన్న మనమునన్.

49. హృదయమున పాండవాంగన మెరియ వలదె ?

50. అప్పటినుండి తిరోగమనం అన్న మాటకు చోటేలేదు.

51. కాయలతో పాటు కౌరవులును జలజల రాలి పడినారు.

52. ఏ పుట్టలో ఏ పామున్నదో ఎరుగుట దుర్లభం కదా!

**X. కింది పద్యానికి సారాంశాన్ని రాయండి :** **1 × 4 = 4**

53. ప్రొద్దుకంటెను ముందె నిద్దురలేచి

క్షేత్రలక్ష్మిని భక్తి సేవించువేళ

పొంగారు నీ రక్తి పువ్వు పువ్వునను

నిండారు నీ శక్తి పండు పండునను!

**XI. కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి :** **1 × 4 = 4**

54. ఆపదలందు ధైర్యగుణ ........................................

.....................................................................

.....................................................................

........................ ప్రకృతి సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.

***లేదా***

ఆకాశంబును భూమియున్ ..................................

...............................................................

...............................................................

.................................... యనంతా భక్తచింతామణీ!

**XII. కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి : 2 × 4 = 8**

55. ఇంద్ర సభలోనికి ప్రవేశించిన వజ్రనాభుని దౌష్ట్యాలను వివరించండి.

***లేదా***

కశ్యపుడు ఇంద్రుని ఆపద నుంచి ఎలా గట్టెక్కించాడు ?

56. కల్పన మొదటి రోదసీ యాత్రను వివరించండి.

***లేదా***

కల్పనా చావ్లా బాల్యం మరియు ప్రాథమిక విద్యాభ్యాసం వివరించండి.

**XIII. కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి :**

**1 × 4 = 4 ( 2 × 2 = 4 )**

57. భారతదేశం కథాసాహిత్యానికి ప్రసిద్ధి పొందింది. ప్రాచీన కాలం నుండే భారతీయ సాహిత్యంతో ప్రాచుర్యం పొందిన కథలు ఎన్నో ఉన్నాయి. విష్ణుశర్మ అనే పండితుడు అమరశక్తి అనే రాజు కొడుకులను వివేకవంతులను చేయడానికి పంచతంత్ర కథలను

బోధిస్తాడు. వీటిని దాదాపు 200 భాషల్లోకి అనువదించారు. ఈ పంచతంత్ర కథలు మిత్రలాభం మిత్రబేధం, లబ్ధప్రణాశం, అపరీక్షిత కారకం అనే భాగాలుగా ఉన్నాయి. వీటిని తెలుగు లోకి అనువదించిన వారిలో ముఖ్యులు కందుకూరి వీరేశలింగం. వీరేశలింగం పంతులు వీటితో పాటు రాజశేఖర చరిత్ర, ఆంధ్రకవుల చరిత్ర అభాగ్యోపాఖ్యానం అనే రచనలు చేసి శతకాలను నాటకాలను కూడా రాసి గద్యతిక్కనగా ప్రసిద్ధి కెక్కాడు.

*ప్రశ్నలు :*

అ) పంచతంత్ర కథలు ఏయే భాగాలుగా వున్నాయి ?

ఆ) వీరేశలింగం పంతులుగారి రచనలను తెలుపుము.

**XIV. *కింది వానిలో ఒకదానికి లేఖ రాయండి :*** **1 × 5 = 5**

58. మీ పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవము గురించి వివరిస్తూ మిత్రునికి లేఖ వ్రాయుము.

***లేదా***

మీ వీధిలో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించమనికోరుతూ మున్సిపల్‌శాఖాధికారికి లేఖ వ్రాయుము.

**XV. కింది వానిలో *ఒకదానికి* 15 వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయండి : 1 × 5 = 5**

59. విద్యార్థులు – క్రమశిక్షణ

***లేదా***

కంప్యూటర్.